శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమిరెడ్డి హయాంలో అఖిలపక్షం మోసపోతుంది



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** సోమిరెడ్డికి బలం లేదు, ఆయన ఒక్కడే పోతే ఎవరూ పట్టించుకోరు, సోమిరెడ్డి అనే మనిషికి విలువ లేదు, ఇక ఆయన ఆరోపణలు అంతకన్నా విలువలేదని మంత్రి కాకాణి ఎద్దేవ చేశారు. అఖిల పక్షాలకు నేను ఒకటే చెబుతున్నా సమస్య మీద పోరాడుతారా.. సోమిరెడ్డి మాటలు విని వ్యక్తిగతంగా నన్ను టార్గెట్ చేస్తారా.. అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన పోరాటానికి ఎప్పుడు సిద్దంగా ఉంటుందని ఆయన అన్నారు. అఖిల పక్ష మీటింగ్‌కి నన్ను ఎందుకు పిలువలేదో వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నన్నారు. సోమిరెడ్డి హయాంలో అఖిల పక్షం మోసపోతుందని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కృష్ణపట్నం నుంచి కంటైనర్ టర్మినల్ వెళ్ళిపోతుంది అంటూ వస్తున్న వార్తలు నిజం లేదన్నారు. సోమిరెడ్డికి కేవలం నా మీద బురద చల్లాలి, పోర్టు యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు దండుకోవడం పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. నేను ఒకటే చెబుతున్న కృష్ణపట్నం పోర్టు నుండి కంటైనర్ టెర్మినల్ తరలి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో పోర్టు యాజమాన్యంతో మాట్లాడామని, విజువల్ తెప్పిస్తాం, త్వరలోనే యధావిధిగా పోర్టులో పనులు కొనసాగుతాయని ఎవరు అధైర్యపడాల్సిన అవసరమేమి లేదని ఆయన అన్నారు. కాకపోతే మేము చేసిన పనిని కూడా నా పోరాటాల వల్లే వచ్చిందని సోమిరెడ్డి ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తాడన్నారు.

## వాహనాలలో పరిమితికి మించి ఎక్కించుకుంటే చట్టరీత్యా నేరం




**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను ఎక్కించుకుంటే చట్టరీత్యా నేరమని కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. రహదారి భద్రత మనందరి బాధ్యత అని తెలిపారు. 35వ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని కావలి సాయి డిగ్రీ కళాశాల వద్ద వాహనచోదకులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను తరలిస్తున్నారన్న ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రమాదాలు ఎక్కువుగా జరుగుతున్నాయన్నారు. అవగాహన పెంపొందించేందుకు మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాల్ని నిర్లక్ష్యంగా నడపవద్దని వాహనచోదకులకు తెలిపారు. డ్రైవర్లు సెల్‌ఫోన్స్ ఉపయోగిస్తూ వాహనాలను నడుపుతున్నారని అది మంచిపద్ధతి కాదన్నారు. అంతేకాకుండా ఫోన్‌లో పాటలు వింటూ వాహనాలు నడుపుతున్నారన్నారు. దీనివల్ల ఏకగ్రాత లోపించడంతో ప్రమాదాలు జరుగుతాయన్నారు. డ్రైవర్లు రహదారి భద్రత నిబంధనలు పాటిస్తూ నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్‌పెక్టర్లు సుందర్‌రావు, కరుణాకర్‌రావు, సిబ్బంది, ఎన్జీవోలు, రెడ్‌క్రాస్ బాధ్యులు, అద్వి ఫౌండేషన్, వాయిస్ ఆఫ్ ముస్లిం, ఆటో మొబైల్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఉలవపాడు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని ఆత్మకూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఫేస్2 కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి కందుకూరి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రియంవధ పరిశీలించారు. అలాగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పిల్లలకు , గర్భవతుల సమక్షంలో అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఉలవపాడు శ్రీసాయి స్కూల్లో ఉలవపాడు గవర్నమెంట్ హైస్కూల్ నందు, కరేడు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని రమ్య జ్యోతి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకలు



**కలువాయి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** కలువాయిలో వెలసియున్న శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ పదోవవార్షికోత్సవ వేడుకలను ఆలయ నిర్వాహకులు సాయిబాబా భక్త బృందం ఆద్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వారికి వేకోజామున సుప్రభాత సేవతో ప్రారంభం అయి భక్తులందరి చేత పాలాభిషేకం ,పంచామృతభిషేకంతోపాటు, అష్టోత్తర సహ్రస పూజా కార్యక్రమాలను ప్రత్యేకంగా హారతులు అర్చకులు సురేంద్ర శర్మ ఆద్వర్యంలో నిర్వహించారు. తదుపరి మహాగణపతి హోమం ,శాంతి హోమం, శేజ్‌హారతి నిర్వహించగా మద్యహ్నం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. వెంకయ్యస్వామి పరిశోదన సంస్ద అద్యక్షులు అల్లు బాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో సంత్సంగం నిర్వహించారు. సాయింత్రం భజన కార్యక్రమాలతోపాటు స్వామి వారికి పల్లకీసేవ మహోత్సవాన్ని విశేషంగా నిర్వహించారు ప్రత్యేకంగా దేవస్ధానం నందు విశేష పూల అలంకరణ నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి దర్శించుకొని తీర్ధప్రసాదాలు సీక్వరించారు. ఆలయ వ్యవస్ధాపకులు చలమల ఎల్లారెడ్డి, ప్రభావతమ్మ దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్నికల సమరానికి ప్రతి ఒక్కరూ సిద్ధం



**ఆత్మకూరు ,ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** ఇచ్చిన మాట కోసం కష్టపడే జగనన్న లాంటి నాయకుడిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా మిత్రులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి సోషల్‌మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతున్న రానున్న ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా మిత్రులు చేయాల్సిన పనుల గురించి విధి విధానాలను వారికి వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతిపక్ష పార్టీలు జగనన్నపై ఆయన సంక్షేమ పథకాలపై అవాస్తవాలు ఆరోపణలు చేసే ప్రమాదం ఉందన్నారు. సోషల్ మీడియా మిత్రులు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మకూరునియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో జరిగిన అభివృద్ధి పనులను ,ప్రజలు అందుకున్న సంక్షేమ పథకాలను అందరికీ తెలిసేలా ప్రణాళిక రూపొందించుకొని ఆదిశగా పనిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సోషల్‌మీడియా మిత్రులు ఘనంగా సత్కరించారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా సాంకేతికత




**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** భవిత కేంద్రాల్లో పనిచేసునతన్న 76మంది ప్రత్యేక ఉపాధ్యాయులకు, ప్రభుత్వపాఠశాలల్లో పనిచేస్తున్న 26మంది స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు ట్యాబ్స్ ఉపయోగించి ప్రత్యేక విద్య అందించడం కొరకు నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ నిర్వహించడం జరిగింది. విజన్ 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్. ఉషారాణి మాట్లాడుతూ విద్య సాంకేతిక రంగంలోనూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు రాణించే విధంగా, మిగిలిన విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుంచేందుకు నూతన పోకడలను అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయులు ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ పెంచలయ్య, అకాడమిక్ మోనింటరింగ్ ఆఫీసర్ సుధీర్, నరసింహం, మల్లికార్జున, డాక్టర్ అమ్మినాయుడు, సునీల్, మహాలక్ష్మి, నాయుడు పాల్గొన్నారు.

## అటవీశాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారి రవిశంకర్‌శర్మ విచారణ

**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** అటవీశాఖలో జామాయిల్ కర్ర అమ్మకాలలో అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులను పురస్కరించుకుని అటవీశాఖ విజిలెన్స్ అధికారి రవిశంకర్‌శర్మ శుక్రవారం కావలి అటవీశాఖ కార్యాలయంలో విచారణ చేపట్టారు. రైతు సంఘం ఫిర్యాదును పురస్కరించుకుని ఆయన విచారణ చేపట్టారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జామాయిల్ కర్ర అమ్మకాలలో అక్రమాలు చోటుచేసుకున్నాయని రైతు సంఘం నేతలు ఫిర్యాదులు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదులను పురస్కరించుకుని విచారణ చేపట్టారు.

# నులిపురుగుల నివారణ మాత్రల వినియోగం అవసరం



**నెల్లూరు, ఫిబ్రవరి9 ప్రభాతవార్త-విద్య** చిన్నారుల్లో మెరుగైన ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వినియోగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక పొదలకూరురోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణమాత్రల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు విదా ్యర్థుల్లో రక్తహీనత, బరువు తగ్గటం, కపుడునొప్పి, విరోచనాలు, వాంతులు, వంటిని ఆరోగ్య సమస్యలను నివారంచేందుకు క్రమం తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈనెల 16 ఈ కార్యక్రమాన్ని మరోక్కమారు నిర్వహించనున్నామన్నారు. 1 నుండి రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు సగం మాత్ర, రెండు నుండి 19 సంవత్సరాల లోపు వారికి పూర్తి మాత్రను వేయ్యాలన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన అనంతరం ఈ మాత్రను నమిలి చప్పరించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, సమగ్రశిక్ష అదికారిని ఉషారాణి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** సచివాలయాల పరిధిలోని అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్‌మర్మత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 36/2 మూలాపేట, 36/3 ఫతేఖాన్ పేట, 38/1 అక్కనవారివీధి, 38/2 శోధన్‌నగర్ వార్డు సచివాలయాలను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారికి లబ్ధిదారులుగా చేర్చాలని సూచించారు. ఆయుష్‌మాన్ భారత్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేయాలని సూచించారు. నవరత్నాలు అమలుకు సచివాలయ కార్యదర్శులంతా కృషి చేయాలని సూచించారు. ఇన్స్‌ట్రక్షన్ రిజిష్టరు, నోటీసుబోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టర్లను వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు, ఏపి సేవా పోర్టల్, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, ఆస్థిపన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ల లాక్ష్యాలను గడువులోగా పూర్తిచేయాలని సూచించారు.

## యాత్రా-2 సినిమాను ప్రతిఒక్కరూ ఆదరించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని ప్రతిబింబిస్తూ రూపుదిద్దుకున్న చిత్రం యాత్రా-2ను ప్రజలందరూ ఆదరించాలని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్2 సినిమాల్లో ఆ చిత్ర ప్రదర్శనకు 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వకోలు విజయలక్ష్మీ, 35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి విసంతి, 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, కో-ఆప్షన్ మెంబర్ మోబీనాలతో కలిసి మేయర్ గురువారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సినిమాలో రాజశేఖర్‌రెడ్డిని చూపించే కొన్ని సన్నివేశాలు పులకింపచేసాయని, భావోద్వేగాలు పండించాయని తెలిపారు. మహానాయకుని అడుగుజాడల్లో నడుస్తున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి 175శాసనసభ స్థానాలను అందించాలని మేయర్ ఆకాంక్షించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి




**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ముందుగా వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను చదివి అందరిచేత ప్రతిజ్ఞ చేయించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారికి వర్తించేలా హార్టీకల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ సచివాలయ సిబ్బందకి సూచించారు. శుక్రవారం ఉదయం ఆర్‌యస్‌ఆర్ హైస్కూల్ సెంటర్ స్టోన్‌హౌస్‌పేట సమీపంలో మధ్యాహ్నం విజయమహల్ గేట్ సెంటర్ సమీపం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిభిరాల ద్వారా అవగాహన క్యాంపులను నిర్వహించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి ,అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. రవిశంకర్, విజయలక్ష్మి, ఐసిడియస్ సూపర్వైజర్, బిజెపి ప్రజాప్రతినిధులు, నగరపాలక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి చిరునామా జగనన్న పాలన



**ఆత్మకూరు ,ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** మండలంలోని వెన్నవాడ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి నుండి వెన్నవాడ వరకు 2.91కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా35లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, 21.80లక్షలతో నిర్మాణం పూర్తిచేసుకున్న రైతుభరోసా కేంద్రాన్ని, 20.80లక్షలతో నిర్మాణం పూర్తిచేసుకున్న విలేజ్‌హెల్త్ క్లినిక్, 17.67 లక్షలతో మిల్క్ చిల్లింగ్ సెంటర్, 13లక్షలతో నిర్మించిన సైడ్‌డ్రైన్ల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరి సంక్షేమాభివృద్ధి కోసం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమించారని ప్రతి ఒక్కరి అభ్యున్నతికి తపించే సంక్షేమ పద7.09కోట్ల రూపాయలతో సంక్షేమాభివృది చేశారన్నారు. రైతు సంక్షేమం కోసమే రాష్ట్ర భవిష్యత్తు అని జగనన్న నమ్మిన సిద్ధాంతంతో చుక్కల భూముల సమస్యల పరిష్కారాం కావడంతో 52మంది రైతులకు 112.5 ఎకరాలు, సర్వీస్ ఇనాం ద్వారా 46మంది రైతులకు 36ఎకరాలు, సాదాబైనామా 43మంది రైతులకు 12ఎకరాలు, 45మంది రైతులకు నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 23.4 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. జలకళపథకం ద్వారా 42బోర్లు ఏర్పాటుకు 17లక్షల రూపాయలు అందజేశారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వెన్నవాడకు 15.22 లక్షల అభివృద్ధి పనులు నిర్వహించారున్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా 2.05 లక్షల అభివృద్ధి పనులు నిర్వహించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే జగనన్నను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలందరి ఆశీర్వాదంతో 151 స్థానాలను అందించారని ఇచ్చిన హామీలను చెప్పిన మాటలకు కట్టుబడి ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన జగనన్నకు ఈసారి 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులు గెలిపించి బహుమతిగా అందజేయాలన్నారు. ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ జెఇఎస్ కన్వీనం డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు రూరల్ జెఇసి కన్వీనర్ ఎం.రాజేంద్రనాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, వెన్నవాడ సర్పంచ్ జి.లక్ష్మమ్మ, ఎంపిటిసి సభ్యురాలు ఆదినలక్ష్మి, వెన్నవాడ పిఎసిఎస్ మాజీ చైర్మెన్ ఎం.బలరామిరెడ్డి, వైసిపి నాయకులు రాజానాయుడు, ఆర్.విజయారెడ్డి, ఎం.ప్రసాద్‌నాయుడు, ఆర్.పెంచలనరెడ్డి, కె.మధుసూధన్‌రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, ఎస్.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాబు సీఎం అయితే నిరుద్యోగ యువత సమస్యలు తీరుస్తారు




**ముత్తుకూరు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** మండలంలోని ముత్తుకూరు పంచాయతీలోని బీసీ కాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీ, మధురానగర్ కాలనీల్లో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గార్యంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీ మ్యారిటైమ్ బోర్డుతో మాట్లాడి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆదాని కృష్ణపట్నం పోర్టు లైసెన్స్ రద్దు చేయాలని, గతంలో నెలకు 14నుండి 16కంటైనర్ నౌకలు వచ్చేవని జిజెరావు అంటే ఎవరికీ భయం లేదని, ఎంతోమంది ఈ కంటైనర్ టర్మినల్ మూసివేయడం వలన రోడ్డున పడతారని ఈ విషయం మంత్రికి అర్థం కావడంలేదని, సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని, అఖిలపక్షం కంటైనర్ టర్మినల్ తరలిపోకుండా ఉండేలా పోరాటం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాబు సీఎం అయితే నిరుద్యోగ యువత సమస్యలు తీరుస్తారని, ఆయన అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇప్పటికైన మంత్రఇ కంటైనర్ టర్మినల్‌ను తరలిపోకుండా ఉండేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రమ్మోహన్‌రెడ్డి, మునిరెడ్డి, మల్లికార్జునయాదవ్, అక్కయ్యగారి ఏడుకొండలు, మైనార్టీ నాయకులు ఆలిముత్తు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం



**చేజర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో జాతీయ నులు పురుగుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ఉన్న,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి ఆధ్వర్యంలో పిల్లలకు నులుపురుగుల మందు పంపీణి చేశారు. అలాగే చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు,సచివాలయాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పిల్లలకు వైద్యాధికారి డాక్టర్ మొహతాబ్ ఆధ్వర్యంలో నులుపురుగులు మాత్రలు పంపీణి చేశారు. కాగా కోటి తీర్థం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పిల్లలు డివార్మింగ్ జరుగుతున్న కార్యక్రమాన్ని ఎంపిడిఒ షేక్ .ఖరిముల్లా ఆఖస్మికంగా పరిశీలించారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కే.రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ నాగరాజు విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పిల్లలు తమ భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా నులిపురుగులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఈ వయసు నుంచే పరిసరాల శుభ్రతతో పాటు శారీరక శుభ్రత గూర్చి తెలియజేయడం ముఖ్యమన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రోజారాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే గౌస్ భాషా, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్‌కే బాబు, డివిజన్ ఇన్‌ఛార్జీ యు.విజయ్‌కుమార్, ఈసీ నెంబర్లు జే.వెంకట రమణయ్య, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని జడ్పీహైస్కూల్లో శుక్రవారం 35వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవిఐ రాములు మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ కరిమున్నీసా మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సోమవారం ఆర్టీసి తరపున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ను బహూకరించిన దాదిబత్తిన

**వింజమూరు ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** వింజమూరు మండల ఎపిటిఎఫ్ కార్యాలయానికి రిటైర్డ్ ఉద్యోగి, స్థానిక నడిమూరు నివాసి దాదిబత్తిన అంకిరెడ్డి కంప్యూటర్‌ను శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఎపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.కొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు అవసరమైన కంప్యూటర్‌ను బహూకరించడం ద్వారా ఆన్‌లైన్ సేవలు కార్యాలయంలోనే పొందవచ్చున్నారు. కంప్యూటర్‌ను బహూకరించిన అంకిరెడ్డికి ఎపిటిఎఫ్ మండల శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఆర్ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ బి.బలరామిరెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మల్లిఖార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు నారాయణ, ధర్మపురి , శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్, రామయ్య, మోహన్‌రెడ్డి, బసిరెడ్డి, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ

**వింజమూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** జాతీయ నులుపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చాకలికొండ పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో మాత్రలను పంపిణీ చేశారు. డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుజన ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ని పిల్లలకు నులుపురుగుల నివారణా మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ మండలంలో 10,149మంది పిల్లలు ఉండగా శుక్రవారం 9937మందికి మాత్రలు మింగించినట్లు తెలిపారు. మిగిలిన వారికి 16వ తేదీ లోపు మాత్రలు మింగిస్తారన్నారు.నులిపురుగుల వలన ఏర్పడే వ్యాధుల నివారణకు ఆల్‌బెండాజోల్ మాత్రలు మింగాలన్నారు. వీటివలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఒ గిరికుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు వెంకటరెడ్డి, ఝాన్సీ, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశవాలంటీర్లు పాల్గొన్నారు.



## నారాయణ చేసిన అభివృద్ధే ఆయనని గెలిపిస్తుంది



**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ హయాంలో ఆనాడు మంత్రిగా నారాయణ చేసిన అభివృద్ధే ఆయన గెలుపుకు కారణం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నాడు. శుక్రవారం నగరంలోని 9వ డివిజన్లో నారాయణని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ శ్రీనివాసులురెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో వారు చేస్తున్న అరాకాలతో ప్రజలు ఆర్థికంగా చితికిపోయారన్నాడు. ఈసారి ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి డిపాజిటు కూడా రాదని ఆయన ధీమా వ్యక్తంచేశాడు. వైసీపీ హయాంలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదని, నారాయణ హయాంలోనే ఏదైనా అభివృద్ధి జరిగిందని గుర్తుచేశాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, రామగిరి సుబ్రమణ్యం, పాకాల పెంచలయ్య, చెంచుకృష్ణ, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో 'డీ వార్మింగ్ డే' విజయవంతం

**కొడవలూరు ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** విద్యతో పాటు పిల్లలకు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్తలలో భాగంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ (డీ వార్మింగ్ డే)సందర్భంగా కొడవలూరు మండలంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మండల తహసీల్దారు శ్రావణ్ కుమార్,, ఎంపిడివో ప్రద్యుమ్నకుమార్, పిహెచ్‌సి అధికారి డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను తహసీల్దారు, ఎపిడీవో చేతుల మీదగా విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బెండజోల్ నులి పురుగుల మాత్రల తప్పనిసరిగా అవగాహనతో తీసుకోనేలా చూడాలి అని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచించారు. అంతేకాక ఈ మాత్రలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం పిహెచ్‌సి అధికారి డాక్టర్ రామకష్ణ మాట్లాడుతూ నులిపురుగులు సోకిన విద్యర్థులో రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, నీరసం,ఆదోలన, కడుపు నోప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అని తెపడంలో పాటు వీటన్నిటిక పరిష్కారం అల్వెండజోల్ మాత్రలు నమిలి చప్పరించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వసంతకుమారి, ఎంఇఓ-2, ఇవోపిఆర్‌డీ వి. డేవిడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇనమడుగు వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం నులిపురుగుల నివారణకు గానూ విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 6 నెలలకు ఒక పర్యాయం ఈ మాత్రలు తీసుకోవడం వలన కడుపులో ఏమైనా నులిపురుగులు ఉంటే అవి అంతా బయటకు వచ్చేస్తాయన్నారు. ఈ నులిపురుగులు ఉండడం వలన చిన్నారులకు ఆకలి సరిగా వేయదని, అనారోగ్య బారిన పడతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని 19 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ శ్రీ, ఎంపీడీవో రామాంజనేయులు, ఎంఈవోలు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## కంప్యూటీకరణ పనులు మరింత వేగవంతం కావాలి

**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక సహకార సొసైటీల్లో కంప్యూటీకరణ పనులు జరుగుతున్నాయని, అవి మరింత వేగవంతం కావాలని డీసీఏవో తిరుపతయ్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ కార్యాలయంలో జరుగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని సభ్యులుగా ఉన్న రైతులు తమ పొలంకు సంబంధించిన డాక్యుమెంట్ జెరాక్స్‌లు, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలను సంబంధిత సొసైటీ కార్యాలయంలో అందజేస్తే ఆన్‌లైన్ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్‌బాబు, కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.



## రిజిస్ట్రేషన్ ప్రక్రియకు లబ్దిదారులు సహకరించాలి

**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని వేగూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన లబ్దిదారులకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రషన్ ప్రక్రియ సాగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



## ఆర్‌బీకేలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** రైతులకు కావాల్సిన పురుగుమందులు, తెగుళ్ల మందులు రైతుభరోసా కేంద్రాల ద్వారా సమృద్ధిగా ఉన్నాయని, వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమకు కావాల్సిన పురుగుమందులు, తెగుళ్ల మందులను ఆర్‌బీకేలలో తెలియజేసి పైకాన్ని జమ చేసిన 48 గంటలలోగా అవి సరఫరా అవుతాయన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎన్. హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జింక్ , జిప్సన్ టార్పాలిన్‌లలను రైతులకు సబ్సిడీపై అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ఉద్యానవన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి , మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు చైతన్య, రాజశేఖర్, రైతులు ఉన్నారు.



## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు

**ఉదయగిరి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఎంపిడివో డి.ఈశ్వరమ్మ,ఎంఈవో తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులచేత అల్‌బెండాజోల్ మాత్రలను మింగించారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి9వ తేదీ డీ వార్మింగ్ డే ను జరుపుతున్నామని తెలిపారు.నులిపురుగల సమస్య అపరిశుభ్రత,పౌష్టికాహార లోపం వలన వస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థుల మల విసర్జనకు వెళ్లినప్పుడు,ఆటలు ఆడుకున్న తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని తెలిపారు.పిల్లలు అపరిశుభ్రంగా ఉంటే కడుపులో నులిపురుగుల చేసి రక్తహీనత సమస్యకు దారి తీస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్.షబ్బీర్, కలీల్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**దుత్తలూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** దుత్తలూరు మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శుక్రవారం డీ వార్మింగ్‌డే సందర్భంగా మండల వైద్య ఆరోగ్యశాఖాధికారులు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.దుత్తలూరు మండలం విద్యార్థినీ,విద్యార్థులకు ఈ మాత్రలను మింగించారు.ఈ సందర్భంగా డాక్టర్ అయూబ్ మాట్లాడుతూ మండలంలోని 3891మందికి మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు.నులిపురుగులు పిల్లల్లో శారీరక,మానసిక ఎదుగుదలను నిరోదిస్తాయని వారు పేర్కొన్నారు.అలాగే పోషకాహార లోపం,ఆకలి మందగించడం,కడుపునొప్పి,శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓటీ ఓంకారయ్య,హెల్త్ సూపర్వైజర్లు ఎస్‌కె ఖాజామోహిద్దీన్,అరుణకుమారి,హెల్త్ అసిస్టెంట్ బి.నిరాయణ,ఆశ కార్యకర్తలు,ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉదయగిరిలో ఆకతాయిల బెడదను అరికట్టండి

**ఉదయగిరి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో తరుచుగా జరుగుతున్న ఆకతాయిలు చేస్తున్న అగ్నిప్రమాదాలమీద ఉదయగిరి పట్టణ వైసీపీ యువనాయకులు గాజుల తాజుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మద్య కాలంలో ఆకతాయిలు ఉదయగిరి హైస్కూల్ భవనంలో,ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో ఉన్న పాదుపు భవనంలో అగ్నిప్రమాదాలు సృష్టిస్తూ పైశాచిక ఆనందంలో ఉంటున్నారని,అటువంటి వారిని పోలీస్ అధికారులు గుర్తించి వెంటనే ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ఆకతాయిల బెడద ఎక్కువైన కారణంగా సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను కుట్టదిట్టం చేయాలని వారు కోరారు.

## టిడిపి,జనసేన అభ్యర్ధి బొల్లినేనిని గెలిపించండి

**ఉదయగిరి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గంగిరెడ్డిపల్లె గ్రామంలో గల మన్నేటి వెంకటరెడ్డి నివాసంలో జనసేన కలిగిరి మండల అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ ,జనసేన నాయకులు కమతం శ్రీను,పొన్నం నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్,మన ఫౌండేషన్ ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నిలబడే మాజీ ఉదయగిరి శాసనసభ్యులుబొల్లినేని రామారావును గెలిపించేందుకు తగిన వ్యూహాలతో సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు,నాయకులు బొలినేని విజయానికి కృషి చేయాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉదయగిరి నియోజకవర్గంలో ఎలాంటిఅభివృద్ధి పనులు జరగలేదని,తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే ఆగిన అభివృద్ధి మళ్లీ మొదలవుతుందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,జనసేన పార్టీ కార్యకర్తలు కలిసి,మెలసి బొల్లినేని రామారావు విజయానికి కృషిచేసి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కష్టపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న హెచ్‌ఎమ్



**ఉదయగిరి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గుడినెరవ పంచాయతీలోని దుంపవారిపల్లె గ్రామంలో వెంగల్‌రావునగర్ హైస్కూల్ ఉన్నత ఉపాధ్యాయు రాలు షేక్.నూర్‌జహాన్ విద్యార్థులు స్టడీ హవర్స్ ఎలా నిర్వహిం చుకుంటున్నారో తెలుసుకోవడానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కూల్లోనే కాకుండా ఇంటి దగ్గర కూడా చదువుకునే విధంగా ప్రోత్సాహస్తూ వారిని అప్పుడప్పుడూ పరీక్షిస్తూ ఉండాలని,తాను స్కూల్ హెచ్‌ఎమ్‌గా వచ్చినప్పటి నుండి ఇలాంటి కార్యక్రమాలు జరిపిస్తూ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.చదువులో కాస్తవెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి తల్లిదండ్రుల ఎదుట వారికి తగిన సూచనలు ఇస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం వలన బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సి మాలకొండయ్య, వెంగల్‌రావు, నాగేశ్వరరావు,జ్యోతి శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు అందజేత



**ఉదయగిరి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శివకల్పనారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేయడం జరిగిందని తెలిపారు.మొత్తం విద్యార్థులు 8,693మందికి గానూ 8,496 మందికి మాత్రలు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 97.7 శాతంతో విజయవంతం చేసినట్లు మిగిలిన వారికి కూడా మాత్రలు అందించి 100శాతం నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలు వాడకం గురించి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని పిల్లలు చేతులు శుభ్రంగా ఉంచుకునే విధంగా వారికి సూచనలు ఇవ్వాలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు అనారోగ్యాల నుండి దూరంగా ఉంటారని తెలిపారు. అధికశాతం పిల్లలు మట్టిలో ఆడుకుంటూ చేతులను సరిగా శుభ్రం చేసుకోకుండా భోజనం చేయడం వలన చేతుల ద్వారా కడుపులోకి వెళ్లిన మళినాలు, సూక్ష్మ క్రిములుగా నులిపురుగులుగా వృద్ధి చెంది రక్తహీనతకు దారి తీస్తాయని అది పిల్లల్లో శారీరక,మానసిక దృఢత్వాన్ని దెబ్బతీస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణకి ఓటువేసి గెలిపించండి

**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నగర నియోజకవర్గంలో టీడీపీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మాజీమంత్రి పొంగూరు నారాయణకి ఓటును వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మాజీమున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ కోరారు. శుక్ర వారం నగరంలోని 13వ డివిజనులోని కోరివారి కండ్రిగ ప్రాంతంలో అనూరాధ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతాన్ని మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశాడని స్థానికులకు గుర్తుచేశారు. దానిని దృష్టిలో ఉంచుకుని ఈసారి నారాయణని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి ఆడబిడ్డకు స్త్రీనిధి పథకం ద్వారా నెలకు రూ.1500లాంటి ఎన్నో పథకాలను చంద్రబాబు అందించనున్నాడన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజాభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బివి లక్ష్మి, ఊటుకూరు లక్ష్మయ్య, దార మహేశ్, అశ్విన్, స్థానికులు పాల్గొన్నారు.



## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన జనసేన నేతలు

**వింజమూరు ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వింజమూరు మండల జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, యువ నాయకులు వెలుగోటి సురేష్‌లు ఉదయగిరి సీనియర్ నేత కాశిరెడ్డి ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్‌ను శుక్రవారం కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గ రాజకీయ అంశాలపై చర్చించారు. ఉదయగిరి నియోజకవర్గ సమస్యలను పవన్‌కళ్యాణ్ తెలుసుకున్నారన్నారు. ముఖ్యంగా సాగు,తాగునీరు లేక ఈప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారని తెలిపామన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉదయగిరి నియోజవర్గ ంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధిపథంలో తీసుకెళతానని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని పవన్‌కళ్యాణ్ కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవీంద్ర, సీతారామపురం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఉదయగిరి మండల కన్వీనర్ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడునెలల్లో పేదలకు ఇళ్ళు

**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం :** మరో మూడునెలల్లో నిరుపేదలందరికీ పక్కాఇళ్ళను మాజీమంత్రి పొంగూరు నారాయణ అందిస్తాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి హామీఇచ్చారు. శుక్రవారం నగరంలోని 39వ డివిజన్లో ఆ డివిజను ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి నిరుపేద సొంతింటి కల సాకారం చేయాలనే తపనతో నారాయణ ఉన్నాడన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ రావడం తథ్యమని, వెంటనే ఆ కలను నారాయణ సాకారం చేస్తాడన్నారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సుజనా, గోపిక, పిట్ల సాయి, మురళీకృష్ణసింగ్, ఆర్ష, సమి ఉద్దీన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి సత్యాన్వేషణ ధ్యాన యోగ ఆధ్యాత్మిక క్షేత్రంలో రధసప్తమి వేడుకలు



**బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని సత్యాన్వేషణ ధ్యాన యోగ ఆధ్యాత్మిక క్షేత్రంలో ఈనెల 10 నుండి రధసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు గురువు గుబ్బా లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం సాయింత్రం 3 గంటల నుండి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈనెల 10 నుండి 12 వ తేది వరకు ప్రొఫెసర్ డాక్టర్ పూజారి వరలక్ష్మి చే రామయణం,మహాభారతం ,బ్రహ్మసూత్రాలపై సంపూర్ణ అవగాహన కల్గించడం జరుగుతుందని అన్నారు. 13 వ తేదాఇ డాక్టర్ బి.వి సుబ్బయ్యచే సందేశం ఉంటుందని అన్నారు. 14 వ తేది సీనియర్ పిరిమిడ్ మాష్టర్ జేజి నారాయణ మరియు గంటా నారాయణరెడ్డి చే ధాన్యం, ఆద్మాత్మిక అంశాలపై అవగాహన జరుగుతుందని తెలిపారు. 15 వ తేది భీమనేని వంశీకిరణ్ వైజాగ్ వారి చే ధ్యానం ,ఆద్మాత్మిక సందేశం ఉంటాయని తెలిపారు. రధసప్తమి 16 వ తేది ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన ,7 గంటలకు గోపూజ, ఆదిత్యహృదయం,లలితాసహస్రనామ పారాయణం,9 గంటలకు గణపతి హోమం, నవగ్ర శాంతి హోమం,మద్యహ్నం అన్న ప్రసాద వితరణ జరుగుతాయని తెలిపారు. ఆత్మబంధువులందరు కార్యక్రమంలో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



**బిట్రగుంట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం సీనియర్ సహాయకులకు విజయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామ చెరువుని లేఅవుట్ల రూపంలో కొంతభాగం, పంట పొలాలకు కొంత భాగం, ఇతరులు కొంత భాగం ఆక్రమించుకుని సొమ్ము చేసుకున్నారని దీంతో చెరువు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోవడం వల్ల ఆయకట్టుదారులకు పూర్తి స్థాయిలో సాగునీటిని నిల్వ చేసుకునే పరిస్థితి కోల్పోతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వరరెడ్డి, ఇందుపూరు రామమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఉంటా



**బిట్రగుంట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మత్స్యకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు వుంటాయని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండలం పాతకడపాళెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొండూరు మురళితో పాటు మత్స్యకారులు కొంతమంది శుక్రవారం కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సహకారం పూర్తిగా అందించనందున జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కక్షతో వ్యవహరించి మత్స్యకారుల జీవనోపాధికి గండికొట్టారని విమర్శించారు. అధికారంలోకి రాగానే షిపింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి వసతులు కల్పించి మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ




**బిట్రగుంట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కప్పరాళ్ళతిప్పలోని డాక్టర్ బి.ఆర్.గురుకుల పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో వైద్యసిబ్బంది ఆల్బాండాల్ జోన్ మాత్రలు విద్యార్థుల చేత మింగించారు. నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు జాతీయ మార్గదర్శకాల ప్రకారం వాటిని వాడే విధానం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## 14న బ్రహ్మోత్సవాల వేలం పాటలు

**బిట్రగుంట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 19 నుండి 25వ తేది వరకు జరగనున్న నేపథ్యంలో గతంలో నిలిచిపోయిన ఐటెమ్స్‌కు సంబంధించి వేలం పాటలు ఈ నెల 14వ తేదిన దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడతాయని ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు. వాటికి సంబంధించిన వివరాలు దేవస్థాన కార్యాలయంలో వేలం పాటలో పాల్గొనే వారు సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## సీనియర్ స్వర్ణకారుడు, కుదవ వ్యాపారి సుధాకర్ అస్తమయం



**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** సీనియర్ స్వర్ణకారుడు, కుదవ వ్యాపారస్తుడు, పిసురు వ్యాపారస్తుడు పుత్తూరు సుధాకరాచారి మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా శుక్రవారం కుదవ,బంగారు వ్యాపారస్తులు, బంగారుపనివారలు షాపులు మూసివేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరిగాయి. సుధాకరాచారి మృతదేహాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. బంగారు పనివారల సంఘం అధ్యక్షులు నాగాచారి, బులియన్ మర్చంట్స్ అధ్యక్షులు నల్లూరు వెంకట రమేష్, పానబ్రోకర్స్ అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి నేత జనిగర్ల మహేంద్రయాదవ్, షాహుల్ హమీద్, తోట శ్రీహరి తదితరులు నివాళులర్పించారు. బంగారు, కుదవ వ్యాపారస్తులు, బంగారపు పనివారలు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం




**సైదాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుధాకర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా పేదలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. రామసాగరం గ్రామ విలేజ్ క్లీనిక్ పరిధిలో రెండో విడతగా 548మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పురుషోత్తం శివకుమార్, గ్రామ సర్పంచ్ ముత్తుకూరు వెంకటరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, వీఆర్వో సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్‌దార్



**జలదంకి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** మండలంలో జగనన్న నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం తహిల్‌దార్ వాసు పరిశీలించారు.మండలంలోని చినక్రాక సచివాలయంలో చేపట్టివున్న కార్యక్రమాన్ని తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.జగనన్న ఇండ్లస్థలాల రిజిష్టేషన్‌ను వేగవంతం చేయాలని చెప్పారు.కార్యక్రమంలో తహసిల్‌దార్ వెంట వి.ఆర్.ఒ సుకుమార్,పంచాయతి కార్యదర్శి శ్రీనివాసులు సిబ్బంది వున్నారు.

## బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలి



**జలదంకి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి దేశ ప్రగతికి తోడ్పడాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండారెడ్డి పేర్కొన్నారు.స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బాలికల విద్యపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగవిచ్చేసిన మాలకొండారెడ్డి మాట్లాడుతు ఆడపిల్లలను రక్షిద్దాం అంటు బెటి బచావో,బేటి పడావో పదకంపై పిల్లల తల్లి దండ్రులు అవగాహన పెంచుకోవాలన్నారు.బడి బయట వున్న పిల్లలను బడులలో చేర్పించి ఉన్నత విద్యను అభ్యసనానికి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యుక్త వయస్సు వచ్చిన అనంతరం వివాహాలు చేయాలని తెలిపారు.తల్లి,దండ్రులుబాలికలను ఉన్నత స్థితికి ఎదగడానికి నిరంతరం కృషిచేయాలని అన్నారు.ప్రధానోపాధ్యాయుడు కొండారెడ్డి మాట్లాడుతు నిరంతరం బాలికలనుప్రోత్సహించి భాధ్యతాయుతమైన పౌరులుగ తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకోవాలని కోరారు.ఈసదస్సులో ఉపాద్యాయులు,సామాజికకార్యకర్త మధు,విద్యార్దులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జలదంకి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:**జలదంకి మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎ.ఇ కృష్ణకిషోర్ ఒక ప్రకటనలో తెలియజేశాడు. జలదంకి, బ్రాహ్మణక్రాక ,కొత్తపాళెం, అన్నవరం,చోడవరం విద్యుత్ ఉపకేంద్రాలలో మరమ్మత్తు చేపడుతున్నందున ఈచర్యలు చేపడుతున్నాట్లు ఆయన అన్నారు,ఉదయం 8గంటలనుంచి మద్యాహ్నం వంటి గంటవరకు ఈఅసౌకర్యం వుంటుందని కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గిరిజన గురుకులంలో జాతియ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోశుక్రవారం జాతియ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం నిర్వహించారు. గురుకులం ప్రిన్స్‌పాల్ క్రిష్టీనా ఆధ్వర్యంలోవేపినాపి ప్రాథమిక ఆరోగ్యక్షేంద్రం కో లోకేటెడ్ వైద్యాధికారి పర్యవేక్షణలో విద్యార్థినీలకు ఆల్బండోజల్ మాత్రలనుయంపీడీఓ సి.గంగయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి అల్బండెజల్ మాత్రలప్రాధాన్యతను వివరించి విద్యార్థులచే మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారి గుండవోలు శ్రీనివాసులు, ఆరోగ్య కార్యకర్త ఆర్.కాంతమ్మ,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, అశా కార్యకర్త లక్ష్మి,గురుకులంఉపాధ్యాయులు, సిఆర్‌పిలు,విద్యార్థినీలు తదితరులున్నారు.

## త్వరలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాట పలితాలు



**రాపూరు,ఫిబ్రవరి9ప్రభతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా చేసినఎస్సీ వర్గీకరణ పోరాట పలితాలు త్వరలో అందనున్నట్లు యంఆర్‌పిఎస్ జిల్లా ఆధ్యక్షుడు సూరిపాక ఉదయ్ కృష్ణమాదిగ తెలిపారు. శుక్రవారం రాపూరు మండల పరిషత్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఎన్నో ఎళ్ళుగా మాదిగలు ఎదురు చూస్తున్న వర్గీకరణ త్వరలో కార్యరూపం దాల్చునున్నట్లువివరించారు. గతంలో రాపూరు మండలంలో పనిచేసిన గోవిందు రంగయ్య మందకృష్ణ మాదిగ నాయకత్వానికితనకు ఎటువంటి సంబందం లేదని యంఆర్‌పిఎస్ ఎంఎస్పీ నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావుమాదిగ ఆదేశాన్ని ఆదేశించి తోలగించడం జరిగిందని,రాపూరు మండలానికి ఎంఎస్పీ చింతగుంట అంకయ్య మాదిగ ్ర అంకయ్యకు రాపూరు మండలంలోని మాదిగలు సహకరించాలని కోరారు. రాపూరు మండలంలో పనిచేస్తున్నఉద్యోగస్తులను డిఆర్‌డిఎ వైఎస్‌ఆర్ క్రాంతి పథకంలో ఎంఎస్ సిసి హెచ్‌ఆర్ లేకుండా ఇన్‌చార్జ్ ఏపియంగా ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. విద్యార్హతతో సంభందం లేకుండా ఏపియంగా ఎలా నియమించారన్నారు.ఆమె మండలంలోని మాదిగ ఉద్యోగులకు నాయకులకు ఫిర్యాదు చేస్తూ ఇబ్బంది పెడుతుందన్నారు. దీనిపైజిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ కె.అశోక్ మాదిగ, కన్వీనర్ బాలాజీ మాదిగ, నాయకులు వెంకటయ్య మాదిగ, కత్తి హరిష్, తూమాటి వెంకటరమణ మాదిగ, వంకపాటి అంకయ్య మాదిగ,చింతగుంట రాజా మాదిగ, తూమాటి వెంకటేశ్వర్లు మాదిగ, శంకర్ మాదిగ తదితరులున్నారు.

## మాలకొండకు పాదయాత్ర చేపట్టిన కావ్య అభిమాని మనోహర్

**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కావ్య కృష్ణారెడ్డిని నియమించాలని, ఎమ్మెల్యేగా గెలవాలని కావ్య అభిమాని బత్తిన మనోహర్ మాలకొండస్వామికి మొక్కుకున్నారు. శుక్రవారం మొక్కుతీర్చుకునేందుకు కావలి నుంచి మాలకొండకు బత్తిన మనోహర్ పాదయాత్ర చేపట్టారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి గెలుపుతథ్యమని ఆయన తెలిపారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** స్థానిక సాలుచింతల సెంటర్ ప్రాంతం నుంచి పడుగుపాడు పంచాయతీ సత్యవతి నగర్ వరకు కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కోవూరు ప్రధాన రహదారుల్లో ర్యాలీగా వస్తూ ప్రజలను ఓటు వేయాలని కోరుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ వందలాది వాహనాలతో ఈ ర్యాలీ సత్యవతి నగర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు రాపూరులో విద్యుత్ కోత

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** రాపూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ కోత వుంటుందని రాపూరు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ కార్తీక్ శుక్రవారం తెలిపారు. సబ్ స్టేషన్‌లోమెయింటనెన్స్ పనుల నిమిత్తం ఈ కోత విదిస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులుఈ విషయాన్ని గుర్తించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

**డాక్యుమెంట్ పోయినది**

తేది: 20.01.2024న కావలి కోర్టు వీధిలోని SBI దగ్గర జెరాక్సు సెంటర్ నందు ఈ క్రింది విక్రయ పత్రములు పోయినవి. దొరికినవారు తెలియజేయ గలరు. 1) డాక్యుమెంటు నెం.1612/2006 తేది 20.06.2006. 2) డాక్యుమెంటు నెం. 1613/2006 తేది 20.06.2006
ఇట్లు:- డి.కృష్ణారెడ్డి, సెల్: 7337044390

## ముస్లిం,మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తా

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా పరిధిలోని ముస్లిం,మైనారిటీల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననితిరుపతి జిల్లా మైనారిటి సెల్ కార్యదర్శిగా నూతనంగా నియమితులైన రాపూరుకు చెందిన ప్రముఖ ఆర్‌ఎంపీవైద్యుడు డాక్టర్ ఖాధర్ భాషా శుక్రవారం తెలిపారు.జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శిగా నియమితులైన ఖాదర్‌భాషానుపలవురు రాపూరు మండలానికి చెందిన నాయకులు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలుతెలిపారు. తనకు అవకాశం కల్పించిన వైయస్‌ఆర్‌సిపి పార్టీకి తాను ఎల్లప్పుడు రుణపడి వుంటానని ముస్లిం,మైనారిటీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ముస్లింలకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో మారు ముఖ్యమంత్రిగా చేసేందుకు తాను కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్‌ఆర్‌సిపి విజయానికి తనవంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రగ్బీ జట్టుకు రాపూరు విద్యార్థి పెంచలనరసింహ ఎంపిక

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రగ్బీ జట్టుకు రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి టి. పెంచలనరసింహస్థానం సాదించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. ఈ నెల 3 మరియు 4వ తేదిలలోవిశాఖపట్నం భీమిలిలో జరిగిన 9వ 14 సంవత్సరాల బాల,బాలికల రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో నెల్లూరు జిల్లాజట్టు ద్వితియ స్థానం సాధించందన్నారు. నెల్లూరు జట్టు విజయానికి తోడ్పడి తన క్రీడా నైపుణ్యానికి ప్రదర్శించినటి.పెంచలనరసింహను ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడేందుకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఎ.దయాకర్ రావు తెలిపారు. పెంచలనరసింహం ఈ నెల 9,10 తేదిలలో కర్నూలులో ఆదర్శ పాఠశాలలో జరిగే రెండు రోజుల రగ్బీ శిక్షణా కార్యక్రమంలో పాల్గోని 13వ తేది నుండి 16వ తేది వరకు గుజరాత్ రాష్ట్రంలోనిగాంధీనగర్‌లో జరిగే జాతియ స్థాయి 14 సంవత్సరాల బాల,బాలికల రగ్బీ క్రిడా పోటీలలో పాల్గోనడం జరుగుందన్నారు.రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన టి పెంచలనరసింహంను పాఠశాల ప్రధానోపాధ్యయుడు ఎ.దయాకర్ రావు,వ్యాయామ ఉపాధ్యాయులు పోతురాజు, రమేష్,పాఠశాల సిబ్బంది, నెల్లూరు జిల్లా రగ్బీ అసోషియేషన్ అధ్యక్షుడుడా.కె.లీలా కుమార్,జి.శ్రావణ్ కుమార్‌లు,డి.వంశీలు అభినందించారు.

## మందకృష్ణ మాదిగ అశయాలకు,ఆలోచనలకు వ్యతిరేకం కాదు

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ అశయాలకు,ఆలోచనలకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదనిసీమాంధ్ర యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తానుఎప్పుడూ కూడా మండలంలో ఏ మాదిగ సోదరునికి అన్యాయం జరిగినా అండగా నిలబడే తత్వం కలవాడినన్నారు.తాను తయారు చేసిన కొందరు నాయకులుగా తయారై పాలకవర్గ మీటింగ్‌లకు వెలుతూ ఏ పార్టీ ఆధికారంలోవుంటే వారకి వత్తాసు పలుకుతున్నారన్నారు. అటువంటి వాళ్లను తాను వ్యతిరేకించి పందిరి సుబ్బయ్య నాయకత్వంలోజిల్లా ఉపాద్యక్షునిగా వున్నానని,అటువంటి నన్ను యంఆర్‌పిఎస్‌నుండి తోలగించామని కొందరు చెప్పడమేమిటని ఆయన ప్రశ్నించారు.

## నేటి మాదిగల రాజకీయ యుద్ధబేరిని విజయవంతం చేయండి

**రాపూరు,ఫిబ్రవరి9ప్రభాతవార్త :** సీమాంధ్ర యంఆర్‌పిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పందిరి సుబ్బయ్య ఆద్వర్యంలో శనివారం సాయంత్రంనెల్లూరు నర్తకీ సెంటర్‌లో జరిగే మాదిగల రాజకీయ యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని యంఆర్‌పిఎస్‌జిల్లా అధికార ప్రతినిధి గొవిందు రంగయ్య కోరారు. శుక్రవారం ఆయన రాపూరు పంచాయితీ పరిధిలోనిసైదాదుపల్లి గ్రామంలో పర్యటించి రాజకీయాలలో మాదిగల ప్రాధాన్యత కోసం నిర్వహిస్తున్న ఈ సబకు పెద్దఎత్తున మాదిగ సోదరులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు 1.8 కోట్ల వ్యయంతో నూతన సబ్ ట్రెజరీ శంకుస్థాపన



**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటలకు 1.8కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనానికి కోవూరు ఎమ్మెల్యే చేతులమీదుగా శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు కోవూరు సబ్ ట్రెజరీ అధికారి కిరణ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ట్రెజరీ అధికారి డి. గంగాధర్‌తో కలిసి కోవూరు తహసీల్దార్ విజయశ్రీతో పలు విషయాలపై చర్చించారు. గతంలో ఎప్పుడో ఈ కార్యాలయ భవనానికి స్థలం మంజూరైందని, ప్రస్తుతం ఇప్పటికీ భవన నిర్మాణం కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందని జిల్లా ట్రెజరీ అధికారి గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంసన్, తదితరులు ఉన్నారు.

## క్లయిమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బూత్ లెవల్ పరిధిలో ఇటీవల ఆన్‌లైన్‌లో వచ్చిన క్లయిమ్‌ల పరిష్కారంపై సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపట్టే క్లయిమ్‌ల పరిష్కారంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు ఎవరైనా తమతమ పరిధిలో ఉంటే అటువంటి వారిని ఓటర్లుగా నమోదు చేసేలా సంబంధిత గ్రామ బీఎల్‌వోలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం బీఎల్‌వోల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సీనియర్ అసిస్టెంట్లు కిరణ్, సుధా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## పీవీకి భారతరత్న ఇవ్వడం గర్వకారణం



**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం ::** మాజీ ప్రధానమంత్రి పివీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ఇవ్వడం గర్వకారణమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. శుక్రవారం నగరంలోని హరనాథపురంలోని ఆయన నివాసంలో అజీజ్ మాట్లాడుతూ పీవీకి భారతరత్న రావడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశాడు. ఈ అవార్డును ఆలస్యంగా ప్రకటించినా సంతోషంగా ఉందన్నాడు. ఆయన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నాడు. ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని, దేశంలో సంస్కణలకు ఆద్యుడన్నాడు.

## యాత్ర 2 లో సన్ని వేశాలు హృదయాన్ని అత్తుకున్నాయి



**పొదలకూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** యాత్రా 2 చిత్రంలోని సన్నివేశాలు హృదయాన్ని అత్తుకున్నాయని వాస్తవాలను కళ్ళ ముందు చూపించినట్లు మెదిలాడాయని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి యాత్ర చిత్రీకరణ గురించి వ్యాఖ్యానించారు. పొదలకూరు పట్టణంలోని జమునా కాంప్లెక్స్ లో అనుచరులు , సన్నిహితులు,వైసిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి శుక్రవారం సాయింత్రం యాత్రా 2 సినిమాను ఆయన వీక్షించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతు వాస్తవాలుకళ్ళకు కట్టినట్లుగా చూపించడంలో దర్శకుడు సఫలీకృతమైయ్యాడని ప్రశంసించారు.అందులోని నటీనటులు ను చూడగానే పేర్లు చెప్పకుండానే అర్ధమౌతుందని దర్శకుని ప్రతిభాతీరని ప్రశంసించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాత్ర ఒక పార్టుకు సరిపోదని ఆయనలో ఉండే పట్టుదల ప్రజల గురించి ఆయన తీసుకునే నిర్ణయాలు మొండి పట్టుదల వంటి ఆయనకుండే లక్షణాలలో పది శాతం మాత్రమే చూడగలిగామని అన్నారు.ప్రస్తుతం తండ్రి రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడలలో సుపరిపాలన అందిస్తు ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లఘుచిత్రాలు 2029కి పుంకాలు,పుంకాలుగా వెలువడతాయని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా తనకు గుర్తున్న మరచిపోలేని మరపురాని విషయాన్ని 2014 ఎన్నికలప్పుడు చంద్రబాబు రైతులకు రుణమాఫీ అంటు వాగ్దానాలు చేయడం విషయమై ప్రజల్ని మభ్యపెడుతున్నారని మనం కూడా కనీసం లక్షరూపాయాలు రుణమాఫీ చేద్దామని నేరుగా నేను స్వయంగా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ప్రజల కోరిక తెలియజేశానని చంద్రబాబు చూపిస్తున్న ఆశలను తేల్చి చెప్పానని అన్నారు.మాట విన్న జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో చంద్రబాబు గెలిస్తే రుణమాఫీ చెయ్యలేడని ఆనాడే జోస్యం చెప్పాడని అది సాధ్యం కాదని ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే టిడిపి గెలిస్తే వైసిపి ఓటమిగా నేను బావించనని ఆయన కులంకుషంగా తానకు చెప్పారని జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటున్నానని అన్నారు, చేసేది చెప్పడం, చెప్పింది చేయడం, జగన్‌మోహన్‌రెడ్డి తత్త్వం అని అందుకు కట్టుబడే 2014లో గెలుపుకు దూరమై 2019లో అక్కడ మెజార్టీతో గెలిచి చెప్పిన పనులు ఇచ్చిన హామిలు తూచా తప్పకుండా అమలు చేస్తు ప్రజాభిమానాన్ని చొరగొన్నాడని వర్ధమాన రాజకీయాలకు ఇవి ఉదాహరణలు అని ఆయన అభిప్రాయపడ్డారు.యాత్ర 2 సినిమాను వీక్షించేందుకు జమునా కాంప్లెక్స్ అదినేత సునీల్ అందరికి అవకాశం ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. యాత్ర 2 సినిమా వీక్షించేందుకు వస్తున్న మంత్రి కాకాణికి రోడ్లుకు ఇరువైపుల బారీ కటౌట్లు ఏర్పాటు చేసి మేళతాళాలతో స్వాగతం పలికారు. సంగం రోడ్డు సెంటర్‌లో కాకాణి వాహనాన్ని దిగి తన తండ్రి రమణారెడ్డి విగ్రహానికి అమావస్యను పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులర్పించి యాత్ర 2 వీక్షించేందుకు అనుచరులతో దియేటరకు వెళ్లారు.

## కావలి పెద్దచెరువు రెండో కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలి



**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కావలి పెద్దచెరువు రెండో కాలువ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారుల్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రైతులతో కలిసి కావలి పెద్దచెరువు రెండో పంట కాలువను పరిశీలించారు. కావలి పట్టణానికి, రూరల్‌కు సంబంధించి కావలి చెరువు నుండి రెండో కాలువ ద్వారా నీరు సమృద్ధిగా పోయేవిధంగా ఒక వారం రోజుల్లో కాలువ పనులను తన సొంత నిధులతో పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. రైతులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. కావలి పట్టణ, రూరల్ ప్రాంత రైతులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఆ చెట్టును చూస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి !

**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కావలి పెద్దచెరువు దగ్గరకు రాగానే ఇక్కడ వున్న ఆ చెట్టును చూస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రైతులతో కావలి పెద్ద చెరువును ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. అక్కడ ఆ చెట్టును చూసి నిలబడిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలు ఒక్కసారిగా గుర్తు వచ్చాయన్నారు. అక్కమ్మ దేవతలుగా భావించే వేప చెట్టుకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి దండం పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విశ్వోదయ బాలుర పాఠశాలలో 7వ తరగతి చదివేటప్పుడు ఆగస్టు 15 జెండా వందనాన్ని స్వీకరించి విద్యార్థులందరం కావలి పెద్దచెరువు దగ్గరకు వచ్చేవారమన్నారు. పెద్దచెరువు ప్రాంతం చుట్టు తిరిగి, ఆటలు ఆడి అక్కమ్మ దేవతల వేప చెట్టు చుట్టు తిరిగి దండం పెట్టి వెళ్లే వారమన్నారు. అప్పటి నుండి కొన్ని వందల ఏళ్లుగా ఈ వేప చెట్టు అలానే వుందన్నారు. అక్కమ్మ దేవతలుగా అందరం భావిస్తూ పూజలు చేసేవారన్నారు. ఈ రోజు రైతులు ఇక్కడ నా చేత టెంకాయ కొట్టించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఎమ్మెల్యే వెంట ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్,డేగా రామయ్య యాదవ్, ఇనమడుగు శివరామిరెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, మండలి కృష్ణారావు, గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), రైతు నాయకులు పాల్గొన్నారు.

## నా గెలుపుకు కృషి చేయండి - ఆత్మీయ సమావేశంలో ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని నజీరుతోట షాదీ మంజిల్‌లో 8,10,11 డివిజన్లకు సంబంధించి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర వైసీపీ ఇన్‌ఛార్జీ ఖలీల్ అహ్మద్ పాల్గొని నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారతదేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉన్నారని కొనియాడారు. ఆయన తీసుకొచ్చిన సెక్రటేరియట్, వలంటీర్ల వ్యవస్థను చూసి ప్రతి రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఆయా ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వారి ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు అందించడం, అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొగళ్ళపల్లి కామాక్షిదేవి, కిన్నెర ప్రేమ్‌కుమార్, గోతం అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కిన్నెర ప్రసాద్, దొందాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు 113 మంది ఎంపిక




**కావలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కావలి ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు 113 మంది ఎంపికైనట్లు చెన్నై బేస్డ్ కంప్యూటర్స్ ఇవోఎస్ గ్లోబ్ ప్రతినిధులు రాజేష్, ఎస్.కె.మస్తాన్‌లు తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన 250 మంది పాల్గొనగా 113 మంది ఎంపికయ్యారని తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి అభినందించారు. నియామక పత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.ఉమ పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైకాపాకు డిపాజిట్లు కూడా దక్కవు




**నెల్లూరు,ఫిబ్రవరి9 ప్రభాతవార్త-విద్య :** వైకాపా ప్రభుత్వతీరుపై, ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలపై ప్రజలు తీవ్ర వ్యతిరేఖంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలోనూ, అటు జిల్లాలోనూ వైకాపాకు డిపాజిట్లు కూడా దకే ౣ పరిస్థితి లేదని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక 54వ డివిజన్ భగతసింగ్ కాలనీలో వీరమహిళ హసీనా ఆధ్వర్యంలో 150మందికి పైగా యువత జనసేన పార్టీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు గతం నుండి తాము చెప్పిందే నెల్లూరు నగర అసెంబ్లీ సీటు కేటాయింపుల్లో నిజమైందన్నారు. మాజీ మంత్రి అయివుంటి అనిల్ నగరానికి చేసింది ఏమీ లేదని, అనేక సార్లు ముఖ్యమ ంత్రి నగరంలో సర్వేలు చేపించే ఫలితం ఆశా జనకంగా లేకపోవటంతో ఇరత ప్రాంతాలను అనిల్‌ను పంపించటం జరిగిందన్నారు. ఇలాగే రానున్న రోజుల్లో జిల్లాలో వైకాపా పార్టీ ఖాళీ అవ్వటం ఖాయమన్నారు. కేవలం 70 రోజుల్లో జనసేన-తెలుగుదేశం పార్టీలు విజయం సాధించి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించనున్నాయన్నారు. ప్రజల పక్షాన తాము నిలబడి గళం విప్పేందుకు ఎల్లపుడూ సిద్దంగా ఉంటామన్నారు. తెలుగుదేశం హయాంలో నిర్మించిన టిడ్కో ఇల్లు నేటికీ పంపినీ చేయకపోవటం విచారకరమన్నారు. వీటిని పట్టించుకునే వాళ్లు లేకపోవటంతో అసాంగిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని విమర్శించారు. టిడ్కో ఇంళ్లను లబ్దిదారులకు మంజూరు చేయ్యాలని కోరుతూ నేడు నిర్వహించనున్న ఆందోళనకు అందరూ కలిసి మద్దతు ఇవ్వాలకి కోరారు. జనసేననాయుకులు జానీ మాస్టర్ మాట్లాడుతు రాష్ట్రవాప్యతంగా ఖాళీగా ఉన్న టిడ్కో ఇంల్లను మంజూరు చేయ్యాలని కోరుతూ నేడు నగరలో భారీ ఆందోళన చేపట్టనున్నామని, దీనికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష ౣరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హసీనా, వినోద్,కుక్కప్రభాకర్, సురేష్, శ్రీనివాసులు, జనసేన సీనియర్ నాయకులు కృష్టారెడ్డి,రవికుమార్, కాపు సంక్షేమసే జిల్లా అధ్యక్షులు సుధామాదవ్, వీర మహిళా నాయకులు కృష్ణవేణి, ప్రసన్న, సుభాషిని, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం



**కోవూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** గత నాలుగున్నర సంవత్సరాలుగా అన్ని రంగాల్లో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ప్రజలు నిత్యం అనేక సమస్యలతో బాధ పడుతున్నారని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ, సత్యవతి నగర్, తదితర ప్రాంతాల్లో ప్రతి అడుగు ప్రజల కోసంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ తిరిగి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా అనేకమంది ప్రజలు ఇళ్ల స్థలాలు దొరకక బాడుగ ఇంట్లోనే మగ్గుతున్నారన్నారు. మండలంలో ఎక్కడ చూసినా దోమల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటినా, విద్యుత్ చార్జీలు తమ ఇష్టానుసారంగా పెంచడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలో ప్రజా ప్రభుత్వం రానున్నదని, అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఈ నెల 11వ తేది టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు ఇచ్చాపురం నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారన్నారు. సూపర్-6 పథకాలపై ప్రజలకు పూర్తిగా వివరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పథకాలపై ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడ చూసినా ప్రజల్లో తమ పర్యటనకు ఊహించని స్పందన వస్తుందని , ఇది తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు పెంచలయ్య, బాల రవి, వెంకటరమణమ్మ, విజయ్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సూరిశెట్టి శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, అమరనాథ్ నాయుడు, ఉయ్యూరు వేణు, కృష్ణచైతన్య, మహేష్, జీవా, మాజీ సర్పంచ్ వనమ్మ, సమాధానం, మల్లికార్జున్‌రెడ్డి, , వెంకటరమణమ్మ, హరిబాబు,, దాసరి మురళి, శ్రీకర్‌రెడ్డి, జహంగీర్, వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు.

## గోళ్ళవారిపల్లిలో వైద్యశిబిరం



**వింజమూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధిలోని గోళ్ళవారిపల్లిలో శుక్రవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆరోగ్యరథం ద్వారా అనారోగ్య సమస్యలున్నవారికి వైద్యపరిక్షలు నిర్వహించారు. గ్రామంలో అనేకమంది కంటి సమస్యలు ఇతర సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్యపరిక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్యరథం ద్వారా అందిస్తున్న సేవల గురించి ట్రస్ట్ చైర్మెన్, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ గోళ్ళవారిపల్లికి వెళ్ళి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గోళ్ళ వెంకటేశ్వర్లు, పత్తిపాటి కృష్ణయ్య, చిలుకూరి వెంకటేశ్వర్లు , బండారి మనోజ్, మాధవరపు వెంకటేశ్వర్లు, గోళ్ళ శీను, తిరివీధి కొండయ్య, మన్నం మధు, చుంచు మల్లికార్జున , విరిగినేని వెంకటరత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన్నేటిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

**వింజమూరు ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ మనం ఫౌండేషన్ చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డిని వింజమూరు మండల జనసేన నాయకులు స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బండారు సత్యనారాయణ, ఓబయ్య, వెలుగోటి సురేష్, వెంకటకృష్ణ, గోవిందులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**ఉలవపాడు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉలవపాడు బీజీఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి అధ్యక్షతన రసాయన శాస్త్ర విభాగం,హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలోజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడమైంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత,పరిసరా పరిశుభ్రతకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రసాయన శాస్త్ర విభాగాదిపతి,హెల్త్‌క్లబ్ కన్వీనర్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ చిన్నపిల్లలకు సాధారణంగా పరానాజీవిపేగు పురుగులు అని తెలుపుబడే సాయిల్ ట్రాన్స్ మీటడ్ ప్రబల్యాన్ని తగ్గించడం.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

**ఉలవపాడు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం ఆత్మకూరు సచివాలయ పరిధిలో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన 218,219 పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ కె.రవిబాబు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను,విద్యుత్ సరఫరాను ప్రత్యేక వసతులను ఆయన పరిశీలించారు.అనంతరం రాజుపాలెం గ్రామంలోని 304సర్వే నెంబర్ భూమిని ఆయన పరిశీలించడం జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య,సర్వేర్ శ్రీనివాసరావు,వీఆర్వోలు ౹ పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీ

**కలువాయి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** మండలంలోని కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదే విధంగా కలువాయిలోని ఎంపిపి మెయిన్ పాఠశాల నందు శుక్రవారం జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కుల్లూరు పిహెచ్‌సి వైద్యులు అన్వర్‌భాషా,సూపర్‌వైజర్ బాగ్యలక్ష్మీ,కళాశాల ప్రిన్సిపల్ భక్తు వత్సలరెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జయ్‌కిషోర్ విద్యార్థులకు నులుపురుగుల నివారణ ట్యాబ్‌లేట్లు మింగించారు. కలువాయి మెయిన్ పాఠశాల నందు తహసిల్దారు స్వర్ణ ఎంపిడిఒ ప్రభాకర్,ఎంఇఒ బాలకృష్ణారెడ్డి,శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ రామకుమారి పాల్గొని విద్యార్థులకు ఆల్‌బెండ్‌జోల్ మాత్రలను మింగించారు.

## సీతారామపురంలో నులుగుపురుగుల దినోత్సవం



**సీతారామపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స కార్యక్రమంలో భాగం గా మండలంలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలోఅంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలందరికి అల్‌బెండ్‌జోల్ మాత్రలు మింగించారు. వైద్యాధికారిణి ఎ స్వప్న మాట్లాడుతుమద్యహ్నం బోజనం తరువాత, అల్‌బెండ్ జోల్‌మాత్రలు నమిలించి మిగించామని అన్నారు.ముందుగా విద్యార్థులకుచేతులు శుభ్రం గురించి డివార్మింగ్ గురించి వివరించామని అన్నారు .పిల్లల కడుపులోని చిన్న పేగులలో ఈ నులుపురుగులు ఉండి రక్త హీనత పౌష్టికహార లోపం కలుగ చేస్తాయని తద్వారా చదువులో ఏకగ్రాత లోపిస్తుందని వారికి అప్పుడప్పుడు కడుపు నొప్పి ,వాంతులు,విరోచనాలు కలుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ షేక్ సాయిదా ,హెచ్ఇఒ మజీద్,సూపర్‌వైజర్ రియాజ్,హెల్త్ అసిస్టెంట్లు ,ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## నులుపురుగుల నివారణ దినోత్సవం




**బుచ్చి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** నారాయణపురంలో ని పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో జాతీయ నులుపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరించారు. నులుపురుగల వల్ల రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం,ఆందోళన, కడుపునొప్పి, వికారం,వాంతులు, విరోచనాలు బరువుతగ్గడం లాంటి సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు. వీటి నివారణకు అల్బండ్‌జోల్ మాత్రలు ఖచ్చితంగా మింగాలని సూచించారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేయించి మాత్రలు మింగించారు. ఈకార్యక్రమంలో ఆషా వర్కర్లు శారదా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దారును కలిసిన టిడిపి నాయకులు



**చేజర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలం తహసిల్దారగా బాద్యతలు స్వీకరించిన కె.గోపి కృష్ణాను శుక్రవారం చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసిల్దారు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీనాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి, చీర్ల వెంకటేశ్లరు తహసిల్దారును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలపై తహసిల్దారు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. తహసిల్దారు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి




**పొదలకూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** సైబార్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఖాతా దారులకు అవగాహన కలిగించేందుకు పట్టణంలోనిషాదిమంజిల్‌లో ట్రీస్‌స్వచ్ఛంధ సేవా సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు పొదలకూరు పట్టణానికి చెందిన ట్రీస్ స్వచ్ఛంధ సేవా సంస్థ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత ,సైబార్ మోసాలపై అప్రమత్తం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో పలురకాలబ్యాంకు పథకాలు సేవలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తు గోడపత్రికలను కూడా అంటించారు. నూజువీడుకి చెందిన ప్రసాద్‌బాబు బృందంచేత ప్రదర్శించిన కళాజాత ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సిఐ రాంబాబు మాట్లాడుతు బ్యాంకు ప్రతినిధులు అంటు అపరిచతులనుండి వచ్చే మేసేజిలు ఫోన్‌కాల్స్‌కు స్పందించ వద్దని అన్నారు.ఎట్టి పరిస్ధితితులలో బ్యాంకు వివరాలు తెలపొద్దని అన్నారు.ట్రీస్ సేవాసంస్థ అద్యక్షుడు నవరాజ్ మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు సేవలను తెలియజేశారు.ఫిర్యాదుల వ్యవస్ధలను ఉపయోగించుకొని సక్రమ ఆర్థిక సేవలు పొందాలని అన్నారు.బ్యాంకింగ్,అంబుట్స్‌మెన్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. ట్రీస్ స్వచ్ఛంద సేవాసంస్థ కో ఆర్డినేటర్ గయాజ్,రిసోర్స్ పి . వెంకటేశ్వర్లు,ఎ చంద్రశేఖర్,ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఓబులాయపల్లిలో పల్లెకు పోదాం కార్యక్రమం



**చేజర్ల పిబ్రవరి 9 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఓబులాయపల్లి, పాతపాడు గ్రామాలలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని చేజర్ల మండల బిజెపినాయకులు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్యనాయుడు ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమపథకాలు గడపడపకు వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించండి



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** తుది జాబితా విడుదలైన తురువాత అన్లైన్ ద్వారా అందుకున్న ఫారం 6,7,8 లను ఓటరు ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో త్వరితగతిన విచారించి జాబితాలో సవరణలు చేయాలని ఎన్నికల విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఎన్నికల విభాగం అధికారులను,సూపర్వైర్లతో సమీక్షా సమవేశాన్ని కమాండ్ కంట్రోల్ మందిరింలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కిందస్థాయి సవరణకోసం పైస్థాయి అధికారులకు,తదుపరి ఈఆర్ఓ కమిషనర్ లాగిన్‌కు పంపవలసిందిగా విచారణ ప్రక్రియను అందుకున్న ఎన్నికల సిబ్బంది వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎఈఆర్ఓలు వెంకటేశ్వర్లు,పి.దేవీ కుమారి,ప్లానింగ్ అధికారులు ధనుంజయరెడ్డి,దశయ్య,సూపర్వైజర్లు చక్రపాణి,ఎలక్షన్,కంప్యూటర్ ఆపరేటర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌వైకెఎస్ నామినేటెడ్ పదవికి ఎంపికైన నరేష్

**కలువాయి పిబ్రవరి 9 ప్రభాతవార్త :** నెహ్రుయువకేంద్ర సంఘటన్ యువజన కార్యక్రమం తిరుపతి జిల్లా సలహా సభ్యునిగా నామినేటెడ్ పదవికి మండలంలోని దాచూరు గ్రామానికి చెందిన కారుమంచి నరేష్ ఎంపికైనట్లు తెలిపారు. కేంద్ర యువజనవ్యవహారాల క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ టాగూర్ ఈ నామినేటెడ్ పదవులకు నరేష్‌ను ఎంపిక చేశారు.ఈ నామినేటెడ్ పదవికి ఎంపిక చేసిన కేంద్ర నాయకత్వానికి అదే విధంగా రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతు యువత అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని కారు మంచి నరేష్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా నరేష్‌కు నామినేటెడ్ పదవి రావడం పట్ల పలువురు బిజెపినాయకులు ఆయన మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల నోడల్ అధికారులకు రెండవ రోజు శిక్షణ




**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి9,ప్రభాతవార్త** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్స్ అందరూ ప్రిసైడింగ్,పోలింగ్ అధికారులకు మంచి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ఎన్.బాపిరెడ్డి చెప్పారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి,ఎన్నికల వ్యయం తదితర అంశాలపై రెండవరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి ఎన్నికల ప్రవర్తన నయమావళిని గుర్తించి పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు.రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చుచేసే ప్రతి రూపాయి నమోదు చేయాలని చెప్పారు.రాజకీయపార్టీలు చేసే ఖర్చుల వివరాలు నమోదు చేసి జిల్లా సహకారశాఖ అధికారి తిరుపతయ్య పవన్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి,జిల్లా సహకార శాఖ అధికారి ఎం.తిరుపతయ్య,నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.